బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

కలెక్టరేట్‌లో టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు జావీద్ అలీ, సెక్రటరీ రవి, బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఊరూవాడా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటుతున్నాయి. మంగళవారం మహిళలు రకరకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సాయంత్రం ఒక చోట చేరి బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం దగ్గర్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జోగిపేట ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో, కలెక్టరేట్‌లో టీఎన్‌జీవో ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 8

సంగారెడ్డి కలెక్టరేట్: బతుకమ్మకు పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

అందోల్: ట్రాన్స్‌కో కార్యాలయం ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న సిబ్బంది

కల్హేర్: మతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

ఆర్సీపురంలో బతుకమ్మ ఏర్పాట్లపై చర్చిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్ల పరిశీలన

రామచంద్రాపురం, అక్టోబర్ 8: ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీ సండే మార్కెట్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ సండే మార్కెట్‌ని సందర్శించి జీహెచ్‌ఎంసీ ఉపకమిషనర్ సురేశ్‌తో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. బుధవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయని, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు. ఉత్తమ బతుకమ్మలకు మొదటి బహుమతి రూ.20 వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేలు నగదు పురస్కారాలు ఇస్తామని తెలిపారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు.

యువత నుంచి కొత్త ఆవిష్కరణలు రావాలి

పటాన్‌చెరు, అక్టోబర్ 8: యువతరం నుంచి కొత్త ఆవిష్కరణలు రావాలని కోర్ ఇంజినీరింగ్ డీన్ ప్రొఫెసర్ శాస్త్రి పిలుపునిచ్చారు. మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ క్యాంపస్, రుద్రారంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగంలోని జీ-ఎలక్ట్రా క్లబ్ ద్వితీ య వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గీతంలోని విద్యార్థి క్లబ్‌లో చక్కగా నడుస్తున్న జీ-ఎలక్ట్రా క్లబ్ మరిన్ని ఆ విష్కరణలు గొప్పగా ఎదగాలని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్ కోర్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ రామశాస్త్రి ఆకాంక్షించారు. సాంకేతిక ఆవిష్కరణల పట్ల మక్కువను పెంచడం, గాడ్జెట్ల ఆటోమేషన్‌లో పురోగతిని అన్వేషించడంతోపాటు నూతన సాంకేతికతను స్వీకరించడం లక్ష్యంగా ఈ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జీ-ఎలక్ట్రా కొత్త వెబ్‌సైట్‌ను స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్ సీతారామ య్య, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవీలతతో కలసి ప్రొఫెసర్ శాస్త్రి ఆవిష్కరించారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన 22 సాంకేతిక ప్రదర్శనలో అత్యుత్తమమైన వాటి కి అవార్డులు అందజేశారు. ప్రాజెక్టు ఎక్స్‌పో విజేతలకు ప్రశంసాపత్రాలను, మెమోంటోలను ప్రదానం చేశారు. టెరిటోరియల్ ఆర్మీ నుంచి జాతీయ బహుమతి అందుకున్న ప్రణవ్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు జీ- ఎలక్ట్రా విద్యార్థులను అతిథులు అభినందించారు.

గీతంలో జీ-ఎలక్ట్రా క్లబ్ నూతన వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న ప్రతినిధులు

పండక్కి ప్రత్యేక బస్సులు

జహీరాబాద్, అక్టోబర్ 8: బతుకమ్మ, దసరా పండుగలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల సౌకర్యార్థం జహీరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని స్థానిక డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం లింగంపల్లి బస్టాప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ డిపో నుంచి బీదర్-హైదరాబాద్, లింగంపల్లి, సంగారెడ్డికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సులను పెంచుతామన్నారు. బతుకమ్మ, దసరా పండుగలకు హైదరాబాద్, సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తమ డిపోలో 97 బస్సులుంటే 60 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు పేర్కొన్నారు. మూడు, నాలుగురోజులుగా తమ డిపోకు రోజూ రూ.18 లక్షల 90 వేల ఆదాయం వస్తున్నదని చెప్పారు. 9, 10, 11 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముందని, ఆయా రోజుల్లో అవసరాలకు అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు. ఆయన వెంట ఆర్టీసీ అధికారులు వివేక్, శ్రీశైలం, ప్రభాకర్, ఎంకన్న, వీరప్ప, మొగులయ్య ఉన్నారు.

పొదల మాటున హరిత హననం

పుల్కల్, అక్టోబర్ 8: మండల పరిధిలోని మిన్‌పూర్ శివారు ముదిమాణిక్యం చౌరస్తా మలుపు వద్ద సంగారెడ్డి నుంచి సింగూరు వెళ్లే దారిపై ఇరువైపులా ముళ్ల పొదలు రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో అధికారులు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలను తొలిగించారు. అయితే ఆ ముళ్ల పొదలను తొలిగించే క్రమంలో హరితహారం చెట్లను సైతం నరికివేశారు. పొదలు తొలిగించే క్రమంలో చెట్లను నరకడం ఏంటని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్లమ్మ ఆలయంలో చోరీ

జహీరాబాద్, అక్టోబర్ 8: మండలంలోని అల్గోల్ రేణుకాఎల్లమ్మ ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి అమ్మవారి కిరీటం, తాళితోపాటు హుండీని పగులగొట్టి డబ్బులను ఎత్తుకెళ్లారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి గాలింపు చేపట్టారు. సీసీ ఫుటేజీలో దొంగల కదలికలు కనిపించినట్టు పోలీసులు తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

జహీరాబాద్, అక్టోబర్ 8: న్యాల్‌కల్ మండలం రాంతీర్థం గ్రామంలో మంగళవారం పేకాట స్థావరంపై హద్నూర్ పోలీసులు దాడి చేశారు. నమ్మదగ్గ సమాచారం మేరకు హద్నూర్ ఎస్ఐ రామానాయుడు సిబ్బందితో వెళ్లి దాడులు చేసి 10 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.40,950ల నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాయిరాంనగర్‌లో చైన్ స్నాచింగ్

జహీరాబాద్, అక్టోబర్ 8: జహీరాబాద్ పట్టణంలోని సాయిరాంనగర్ కాలనీలోని పోచమ్మ ఆలయం సమీపంలో ఓ మహిళ మెడలో నుంచి మూడున్నర తులాల బంగారం గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. కాలనీ వాసులు, పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం సమయంలో కాలనీకి చెందిన తుల్జమ్మ ఇంటికి వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మెడలో నుంచి బంగారం గొలుసును లాక్కొనిపోయారు. గొలుసు విలువ దాదాపు రూ.2 లక్షలకు పైనే ఉంటుందని, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

జహీరాబాద్, అక్టోబర్ 8: చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సత్వార్ శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. జాతీయ రహదారి-65 లోని సత్య దాబా సమీపంలో ముంబాయి నుంచి వస్తున్న వాహనం గుర్తు తెలియని వ్యక్తి(35)ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు చిరాగ్‌పల్లి పోలీసులు తెలిపారు.

ఆలయానికి విరాళం

రాయికోడ్, అక్టోబర్ 8: మండల కేంద్రం రాయికోడ్‌లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి మంగళవారం మండల పరిధిలోని రాయిపల్లి(సి) గ్రామానికి చెందిన సల్లావుద్దిన్, రాయికోడ్ గ్రామానికి చెందిన నడ్డిమిదొడ్డి రాజ్‌కుమార్ కలిసి రూ.80 వేలు విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. సర్వ మతాలు ఒక్కటేనని, ఆధ్యాత్మిక సేవలో తాము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. మండలంలో ఎవరైనా మందిరాలు, మసీదులు, చర్చిల నిర్మాణం చేపడితే తనవంతుగా ఆర్థికసాయం అందిస్తామన్నారు.

ఆర్థికసాయం అందజేత

జిన్నారం, అక్టోబర్ 8: ముప్పై ఏండ్ల క్రితం ఉపాధి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా నుంచి గడ్డపోతారం వచ్చి కుటుంబంతో నివాసం ఉంటున్న పాదర్తి శ్రీనివాస్ అనార్యోంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మాజీ సర్పంచ్ మద్దూరి పటేల్ అశోక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణసాయంగా రూ.5వేలు అందజేశారు. మృతదేహాన్ని వారి సొంత గ్రామానికి తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయించారు.

గ్రామాలను సందర్శించిన డీఎల్‌పీవో

హత్నూర, అక్టోబర్ 8: హత్నూర, మాధుర, బోర్పట్ల గ్రామాలను మంగళవారం డీఎల్‌పీవో అనిత సందర్శించారు. ఈ సందర్భంగా హత్నూరలో స్థల వివాదంలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టారు. బోర్పట్ల శివారులోని ఓ పరిశ్రమలో చేపడుతున్న నిర్మాణాలపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదుతో అక్కడకు వెళ్లి విచారించారు. పరిశ్రమ వద్ద నిర్మించిన రేకులషెడ్డును పరిశీలించి ఎంతమేరకు నిర్మించారనే విషయంలో కొలతలు వేయించారు. మాధుర గ్రామ పంచాయతీలో రికార్డులు పరిశీలించడంతోపాటు వైకుంఠధామం, డంప్‌యార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టరాదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో యూసూఫ్, పంచాయతీ కార్యదర్శులు మహేశ్, అనురాధ పాల్గొన్నారు.

బోర్పట్ల శివారులో రేకులషెడ్డు కొలతలు తీయిస్తున్న డీఎల్‌పీవో అనిత

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో చోటు

ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

జహీరాబాద్, అక్టోబర్ 8: టీఎస్ పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో జహీరాబాద్ డివిజన్ ఉపాధ్యాయులకు పదవులు లభించాయి. మంగళవారం హైదరాబాద్‌లోని శామీర్‌పేట్‌లో జరిగిన పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ ఎన్నికలో జహీరాబాద్ డివిజన్ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదువులను లభించాయి. రాష్ట్ర ఆసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, సురేందర్, నర్సయ్య, బాలయ్య, శివరాజ్, వరాలు, రమేశ్, అంజనేయులు, విఠల్, నర్సింలు, కవిత నందిని, అమర్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హీరాలాల్, బాగయ్య, రేణుక, ప్రమీల, వెంకటేశం, అనిత, ఆనంద్, దొండేరావు, శివకుమార్, ప్రకాష్‌రావు, మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శులుగా సుభాశ్‌రెడ్డి, ఆశ్రీత, ప్రకాశ్‌రావు, స్వామిదాస్‌లకు స్థానాలు లభించినట్టు జహీరాబాద్ డివిజన్ పీఆర్‌టీయూ నాయకులు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర పీఆర్‌టీయూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

టెక్నీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 8: జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖానలోని ఏఆర్‌టీ సెంటర్‌లో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు దవాఖాన సూపరింటెండెంట్ అనిల్‌కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆయా పోస్టులు పూర్తి కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉంటాయని, బదిలీలు ఉండవని స్పష్టం చేశారు. ఏఐసీటీఈ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థ నుంచి బీఎస్సీ (మైక్రో), డీఎమ్‌ఎల్‌టీ, డీఎల్‌టీ అర్హత ప్రమాణాలు కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర కౌన్సిల్‌లో నమోదై ఉండాలన్నారు. అభ్యర్థికి ఎమ్‌ఎస్ ఆఫీస్, ఇంటర్నెట్, ఈమెయిల్ పరిజ్ఞానం ఉండాలని వివరించారు. నెలకు రూ.21 వేల వేతనం ఉంటుందని, ఆసక్తి గల వారు 10 రోజుల్లోగా జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖాన ఏఆర్‌టీ సెంటర్, రూమ్ నంబరు 9లో సూపరింటెండెంట్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు.

ఎంబీబీఎస్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం

కల్హేర్, అక్టోబర్ 8: ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంబీబీఎస్ సీటు సాధించిన ఫత్తేపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి రమేశ్‌ను మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, ప్రభు, సాయిగొండ, నారాయణ, రాంరెడ్డి, మోహన్‌సాగర్, సాయిలు, భూంగోండ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి రమేశ్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

గుమ్మడిదల, అక్టోబర్ 8: మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మంగళశారం జడ్పీ సీఈవో జానకీరెడ్డి తనిఖీ చేశారు. రికార్డులు, మొక్కల పెంపకం, ప్రజాపాలన వివరాలను పరిశీలించారు. మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీవో దయాకర్‌రావు ఉన్నారు.

గుమ్మడిదల ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జడ్పీసీఈవో జానకిరెడ్డి

ఫ్యాషన్ డిజైనింగ్‌పై ఇంటర్న్‌షిప్

పుల్కల్, అక్టోబర్ 8: వృత్తి విద్యా కోర్సులో భాగంగా బస్వాపూర్ మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థినులకు ప్రిన్సిపాల్ కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు మంగళవారం ఫ్యాషన్ డిజైనింగ్‌లో పది రోజులు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వృత్తి విద్య ఉపాధ్యాయురాలు వీణ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గొంగ్లూరులోని అనిత ట్రైనింగ్ కేంద్రంలో ఫ్యాషన్ డిజైన్‌కు సంబంధించి మెలకువలు నేర్పించారు. వృత్తి విద్య నేర్చుకోవడం వల్ల నిజ జీవితంలో సొంతంగా ఎదగాలనే ధృడ సంకల్పం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

బొల్లారంలో..

బొల్లారం, అక్టోబర్ 8: వృత్తి విద్య కోర్సులపై ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి సూచన మేరకు ట్రైనర్ సంతోషి ఆధ్వర్యంలో బ్యూటిషన్ కోర్సులపై ఒకేషనల్ విద్యార్థులకు 10 రోజుల శిక్షణ అందించి ఉపాధి అవకాశాలపై మంగళవారం అవగాహన కల్పించారు. విద్యార్థినులు బ్రైడల్ మేకప్, ఫేషియల్స్, హెయిర్ స్పా, పెడిక్యూర్, మేనిక్యూర్, బ్లీచిన్, ఐబ్రోస్, హెయిర్ స్టైల్, మెహందీ వంటి కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. కార్యక్రమంలో శిక్షకులు స్రవంతి ఉన్నారు.

గరుడ వాహనంపై ఊరేగిన శ్రీవారు

గుమ్మడిదల, అక్టోబర్ 8: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుడు గరుడవాహన సేవలో పురవీధుల్లో ఊరేగుతూ దర్శనమిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన గుమ్మడిదలలో కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ వంశపారంపర్యకులు కేవీ నర్సింహాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీవారిని దర్శించుకున్నారు.

గరుడవాహన సేవలో వేంకటేశ్వరుడు

ముగిసిన ఓపెన్ పరీక్షలు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 8: ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు మంగళవారం ఆరో రోజు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం జరిగిన ఇంటర్మీడియట్ అర్థ శాస్త్రం పరీక్షకు 182 మంది అభ్యాసకులకు 130 మంది హాజరయ్యారు. 52 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. దీంతో 71 హాజరు శాతం నమోదైంది. మధ్యాహ్నం జరిగిన ఇంటర్మీడియట్ జీవ శాస్త్రం పరీక్షకు 79 హాజరు శాతం నమోదైంది. ఎస్ఎస్సీ హోం సైన్స్ పరీక్షకు 64 శాతం హాజరు నమోదైంది. ఓపెన్ స్కూల్ పరీక్షల కమిటీ ఆయా పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఆరు రోజులుగా జరిగిన ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జహీరాబాద్, అక్టోబర్ 8: సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలని హద్నూర్ ఎస్ఐ రామానాయుడు అన్నారు. మంగళవారం న్యాల్‌కల్ మండలంలోని గుంజోట్టి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్‌పే, ఫోన్‌పే, కేవైసీలను అప్‌లోడ్ చేయమని వచ్చే మేసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలకు రిప్లే ఇవ్వొద్దని సూచించారు. ఎవరికి వారే జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client is intending to purchase the Agricultural Land admeasuring Ac. 0-23 Guntas in Survey No. 91/2 and Ac. 0-32 Gts. in Survey No. 96/ఉ/1, situated at INOLE VILLAGE, which is fully described in the Schedule of Property from **Sri Oggue alias Golla Srisailam,** Son of Sri Oggue alias Golla Satyanarayana and paid substantial amounts towards advance sale consideration. In this regard the general public is hereby informed that if anyone has any obiection/s or claim's over the said transaction over the schedule property, they shall come with documentary proof within SEVEN (7) days from today, otherwise my client shall proceed to purchase the schedule property and no further claims will be entertained thereafter.

SCHEDULE OF PROPERTY
(belongs to Sri Oggu @ Golla Srisailam)

All that Agriculture Land admeasuring Ac. 0-23 Guntas in Survey No. 91/2 and Ac. 0-32 Gts. in Survey No. 96/ఉ/1, situated at INOLE VILLAGE, Patancheru Mandal, Sanga Reddy District, Telangana State.

Sd/- M.VENKAT DIVAKAR,
Advocate
Flat No. 106, Achyutha Reddy Complex, Vidyanagar, Hyderabad,
Cell: 9844599555.



అమీన్‌పూర్: పూజల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అందోల్: జోగిపేటలో మహాలక్ష్మిగా దర్శనమిస్తున్న దుర్గామాత

రామచంద్రాపురం: అన్నదానంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత మల్లేపల్లి సోమిరెడ్డి

మనూరు: బోరంచ నల్ల పోచమ్మ ఆలయంలో..

గుమ్మడిదల: పూజలు చేస్తున్న నాయకులు

భక్తి శ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రోత్సవాలు

బొల్లారం: పోచమ్మ బస్తీలో దర్శించుకున్న కార్మిక నాయకులు

దేవీ శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కుంకుమార్చన, హారతి తదితర పూజలు చేశారు. మండపాల్లో వెలిసిన అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మంగళవారం మహాదేవిగా, మహా లక్ష్మిగా, స్కందా దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రముఖులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 8

రాయికోడ్: మహాలక్ష్మిగా ముమ్మాదేవి

జహీరాబాద్: లక్ష్మీదేవిగా..

బొల్లారం: మహాలక్ష్మిగా..



గుమ్మడిదల: మహాలక్ష్మిగా..

జిన్నారం: జంగంపేటలో..